ఎవ్వరు ఏమన్నా మారదు ఈ ప్రేమ ఎవరూ రాకున్నా ఆగదు ఈ ప్రేమ

నెత్తుటి కత్తికి ఏనాడూ లొంగదు ఈ ప్రేమ మెత్తని మనసును ఏ రోజు వీడదు ఈ ప్రేమ

కులము మతము లేవంటుంది మనసుకి ఈ ప్రేమ నింగీ నేల ఉన్నన్నాళ్ళు ఉంటుందీ ప్రేమ

ఎవ్వరు ఏమన్నా మారదు ఈ ప్రేమ ఎవరూ రాకున్నా ఆగదు ఈ ప్రేమ

కాలమొస్తే సిరిమల్లె తీగకి చిగురే పుడుతుంది ఈడు వస్తే ఈ పడుచు గుండెలో ప్రేమే పుడుతుంది

గొడుగు అడ్డుపెట్టినంతనే.. వాన జల్లు ఆగిపోవునా.. గులకరాయి వేసినంతనే.. వరద జోరు ఆగిపోవునా..

ఏడు లోకాలు ఏకం అయినా ప్రేమను ఆపేనా..

ఎవ్వరు ఏమన్నా మారదు ఈ ప్రేమ ఎవరూ రాకున్నా ఆగదు ఈ ప్రేమ

ప్రేమ అంటే ఆ దేవుడిచ్చిన చక్కని వరమంట ప్రేమ ఉంటే ఈ మనసుకెప్పుడూ అలుపే రాదంట

కండలెంత పెంచుకొచ్చినా కొండనెత్తి దించలేరురా కక్షతోటి కాలు దువ్వినా ప్రేమనెవ్వరాపలేరుగా

ప్రేమకెపుడైనా జయమే గాని ఓటమి లేదంట..

ఎవ్వరు ఏమన్నా మారదు ఈ ప్రేమ ఎవరూ రాకున్నా ఆగదు ఈ ప్రేమ

నెత్తుటి కత్తికి ఏనాడూ లొంగదు ఈ ప్రేమ మెత్తని మనసును ఏ రోజు వీడదు ఈ ప్రేమ

కులము మతము లేవంటుంది మనసుకి ఈ ప్రేమ నింగీ నేల ఉన్నన్నాళ్ళు ఉంటుందీ ప్రేమ

శాశ్వతమీ ప్రేమ..

www.telugulyrics.org